# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 22 అక్టోబరు , 2026 | పేజీలు :02




## ఘనంగా రావణ వధ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో దసరా వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన రావణ వధ కార్యక్రమం గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ పోతు పెద్ది కవిత కిషన్ రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ లు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను అత్యంత ఘనంగా, క్రమశిక్షణతో నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన

తరువాయి 2లో..



## అన్నప్రసాద పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలో భవాని నిమజ్జనోత్సవాల సందర్భంగా భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే భవాని నిమజ్జనోత్సవాల్లో భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త తిరుమల హార్డ్‌వేర్ వెంకటేష్ సెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బట్టి గల్లీలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మోళ్ల దత్తాత్రి ఆధ్వర్యంలో ఓమ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్సవాల్లో పాల్గొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. భవాని ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.



## గంగమ్మ ఒడికి అమ్మవారి విగ్రహాలు

2



## అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక దసరా

### ఆయుధ పూజలో మంచిర్యాల ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పర్వదినమే విజయదశమి అని మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. దసరా పర్వదినంను పురస్కరించుకుని మంగళవారం తన నివాసంలో ఆయన కుటుంబసభ్యులతో కలిసి ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంను అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తున్నానని ఇందుకు ప్రజలు కూడా తన వంతుగా కొంత ఇబ్బంది కలిగినప్పటికి సహకరిస్తే రాబోయే 50 సంవత్సరాల అభివృద్ధి ఇప్పుడు చేసి చూపిస్తానని అన్నారు. గతంలో ఎన్నడూ ఎవరు చేయలేని ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మంచిర్యాల నియోజకవర్గ రూపురేకలు మార్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మేయర్ మధుకర్, కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేష్, మార్కెట్ కమిటి చైర్మన్ బానేష్, కార్పోరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



2



## భక్తిశ్రద్ధలతో దసరా వేడుకలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మంగళవారం విజయదశమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి స్వామివారు అశ్వవాహనంపై డప్పు చప్పుళ్ల నడుమ పురవీధుల గుండా ఊరేగింపుగా మహాలక్ష్మి ఆలయ సమీపంలోని జమ్మిగద్దెకు చేరుకున్నారు. అనంతరం అర్చకులు రవీందర్ శర్మ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బద్దం గోపి, ఉత్సవ కమిటీ సభ్యులు శమ్మీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు జమ్మిగద్దె చుట్టూ మూడు ప్రదక్షిణలు చేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో జమ్మి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జమ్మి ఆకులను పరస్పరం పంచుకుంటూ బంగారంగా భావించి పెద్దలకు అందించి, ఆత్మీయంగా విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా దసరా వేడుకల్లో మండల వ్యాప్తంగా ఎలాంటి అల్లర్లు జరగకుండా ఎస్ఐ జి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించి దసరా వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా చర్యలు చేపట్టారు.

## ఘనంగా రావణ వధ

(మొదటిపేజీ తరువాయి)

విజయానికి ప్రతీకగా నిర్వహించిన రావణ దహన కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఏటా దసరా వేడుకలను భక్తిశ్రద్ధలతో, అందరి సహకారంతో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.గ్రామ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు,గ్రామస్తులు, యువకులు సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచిరామిలో ఘనంగా శమీ పూజలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మండలంలోని మంచిరామి గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మి శమీ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఉప్పు తిరుపతి ఆధ్వర్యంలో జమ్మి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒకరికొకరు జమ్మి ఆకులను అందజేసుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని జమ్మి పూజను ఘనంగా నిర్వహించారు.

## గంగమ్మ ఒడిలో దుర్గమ్మ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం లొని మండలం వ్యాప్తంగా దుర్గామాత నిమజ్జన ఉత్సవం ఆయా గ్రామాల ప్రజలు కన్నుల పండుగగా చేసుకున్నారు.తొమ్మిది రోజులపాటు దసరా శరవన్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అభిషేకాలతో అర్చనలతో మహిళలు ఆరాతులతో రథం పట్టారు. ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చనలు హోమాలు అన్నదానాలు నిర్వహించారు. ఆఖరి రోజున మహిళలు శోభ యాత్రలో పాల్గొని కోలాటాలు నృత్యాలు చేశారు.అనంతరం మొక్కులు చెల్లించుకుని పాడిపంటలు బాగా పండాలని దుర్గాదేవిని ప్రార్థించారు.

## కంటి వైద్య పరీక్షల మొబైల్ వ్యాన్ ప్రారంభం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలో ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించే మొబైల్ వ్యాన్‌ను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మంగళవారం ప్రారంభించారు. రాందేశ్ సేవా సమితి సహకారంతో న్యూ పవన్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కంటి వైద్య ఉచిత పరీక్షల సంచాల మొబైల్ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మారుమూల ప్రాంతంలోని ప్రజలకు సైతం కంటి వైద్య సేవలు అందుబాటులో తీసుకురావడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్, డాక్టర్ బద్రినారాయణ, నాయకులు నాగరాజు, పట్టి వెంకటకృష్ణ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో నక్సలైట్ల కాల్పుల్లో అమరులైన కోమల్ రెడ్డి, శ్రీనివాస్,ప్రకాష్, రాజయ్య, శ్రీనివాస్‌లకు నివాళులర్పిస్తూ బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. రాం నర్సింహారెడ్డి నేతృత్వంలో ఎస్ఐ ఎన్. సధాకర్, ఎస్ఐ 2 ఎం. రవీందర్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.సీఐ ఎ. రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని,వారి త్యాగాలు పోలీస్ శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు.

# గల్ఫ్ కార్మికుడి కష్టార్జితానికి న్యాయ విజయం

### న్యాయవాది కరంచంద్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** కష్టపడి సంపాదించి కొనుగోలు చేసిన బంగారాన్ని తిరిగి పొందేందుకు న్యాయపోరాటం చేసిన గల్ఫ్ కార్మికుడు సుద్దాల రాజ గంగారాంకు ఊరట లభించింది. ఆయనకు అండగా నిలిచి హైకోర్టులో న్యాయ పోరాటం చేసిన సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్‌లను బాధిత కుటుంబ సభ్యులు బుధవారం మెట్‌పల్లిలో ఘనంగా సన్మానించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామానికి చెందిన రాజ గంగారాం గత రెండు దశాబ్దాలుగా దుబాయ్‌లో పనిచేస్తున్నాడు. కుమార్తె వివాహం, కుటుంబ అవసరాల కోసం కొనుగోలు చేసిన అర కిలో బంగారాన్ని గత ఏడాది మార్చి 19న హైదరాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆయన న్యాయవాది కరంచంద్‌ను ఆశ్రయించగా, ఏడాదిపాటు సాగిన న్యాయపోరాటం అనంతరం బంగారాన్ని తిరిగి పొందేందుకు అనుకూల ఫలితం లభించింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో న్యాయవాదులను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుద్దాల వెంకటనారాయణ గౌడ్, గుగ్గిళ్ల శేఖర్ గౌడ్, కోటగిరి వినయ్ గౌడ్, కామాటి అంజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, పరంధాములు, గోపనవేని తిరుపతి యాదవ్, ఆకుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# భీమ్‌రాజ్ పల్లిలో ఘనంగా దసరా వేడుకలు

### కన్నులపండువగా దుర్గమ్మ శోభాయాత్ర

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోమంగళవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.మండల పరిధిలోని భీమ్ రాజ్ పల్లి గ్రామంలో శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో దసరా వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా దసరా పర్వదినాన బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచార్యుల పౌరోహిత్యంలో విశేష పూజలు,వాహన పూజ,మంటప పూజలు,మహానివేదన,బలిహరణం,శమీ పూజా కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. పూజల అనంతరం గ్రామ పురవీధుల్లో అమ్మవారి శోభాయాత్ర వైభవంగా సాగింది. యువతుల కోలాటాలు, డీజే చప్పుళ్ళ, భక్తుల నృత్యాలతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.సాయంత్రం గురుస్వామి బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో మహిషాసుర మర్ధిని ఘట్టాన్ని ఆవిష్కరించారు. అనంతరం జమ్మి చెట్టుకు విశేష పూజలు నిర్వహించి, గ్రామస్తులు ఒకరికొకరు జమ్మి ఆకులను ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.చివరగా గ్రామ చెరువులో దుర్గాదేవి విగ్రహాన్ని శాస్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని సేవా సమితి వ్యవస్థాపకులు,ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్, గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి,ఉప సర్పంచ్ బొమ్మెన రాజమ్మ,భవాని దీక్షాపరులు,గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ బాబు మృతి పోలీస్ శాఖకు తీరని లోటు

### ఎస్‌పి డా. జి. జానకి షర్మిల



**ప్రజాపక్షం/భైంసా :** రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ గడపలే బాబు మృతి నిర్మల్ జిల్లా పోలీస్ శాఖకు తీరని లోటని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, అన్నారు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో భైంసా పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించడంతో జిల్లా పోలీస్ శాఖలో తీవ్ర విషాదం నెలకొంది.బెంబెరా గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలకు ఎస్‌పి హాజరై, బాబు పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో పోలీస్ శాఖ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని,అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. బాబు అందించిన రక్షణ సేవలు మరువలేనివని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ అంత్యక్రియల కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ ఎస్.సాయికిరణ్, ముధోల్ సీఐ రవీందర్ నాయక్,తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ ఖాన్,పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండేకర్ సాయికుమార్, ఇతర పోలీస్ సిబ్బంది,బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు.

## దుర్గామాతల నిమజ్జనం

**ప్రజాపక్షం /పెంబి :** మండలంలో దుర్గామాతల నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు.అమ్మవారి విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు చేశారు.డీజే పాటలకు చిన్నారులు, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అనంతరం మైసారావు వద్ద మహిషాసురుడి దహనం నిర్వహించారు.

నిమజ్జనోత్సవంతో గ్రా మం లో పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రా మ పెద్దలతో పాటు గ్రామస్తులు ఇతర వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బోథ్‌లో మృతదేహాల ఫ్రీజర్ సదుపాయం

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ పట్టణ ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మృతదేహాలను భద్రపరిచేందుకు ఫ్రీజర్‌ను అందుబాటులోకితీసుకువచ్చారు. ఈ సందర్భంగా విడిసి చైర్మన్ అల్లకొండ పోతన్న మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి,వారికి ఉపయోగపడే సేవలను అందించాలనే ఉద్దేశంతో ఫ్రీజర్ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కుటుంబ సభ్యులు,బంధువులు ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పుడు ఇంట్లో ఎవరైనా మృతి చెందితే, వారు బోథ్‌కు చేరుకునే వరకు మృతదేహాన్ని భద్రపరచడం ఇబ్బందిగా మారుతోందని పోతన్న పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఫ్రీజర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మెన్ పోతన్న, ఉపాధ్యక్షులు యాసిన్, కోశాధికారి రాయిపెల్లి రమాకాంత్, రాజు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## నిమజ్జనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని పురాణబజార్, భవానీ చౌక్ వద్ద నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన హారతి కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.ప్రజలందరూ శాంతియుతంగా ఉత్సవాల్లో పాల్గొని అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గంగమ్మ ఒడికి అమ్మవారి విగ్రహాలు

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలో దుర్గామాత నిమజ్జనోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని గడ్డన్న వాగు ప్రాజెక్టు వద్ద భారీ క్రేన్ల సహాయంతో అమ్మవారి విగ్రహాలను గంగమ్మ ఒడికి చేర్చుతున్నారు.నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా ఎస్‌పి డా. జి. జానకి షర్మిల పర్యవేక్షణలో భైంసా ఎఎస్‌పి సాయికిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణంలోని కీలక ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. పోలీసు నియంత్రణ గది నుంచి సీసీ కెమెరాల ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నిమజ్జనోత్సవాలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు.

## ఘనంగా దసరా వేడుకలు

**ప్రజాపక్షం/మావల:** ఆదిలాబాద్ పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఎంపి గోడం నగేష్, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగానేతలు, అధికారులు మాట్లాడుతూ విజయదశమి పం డుగ ధర్మానికి, విజయానికి ప్రతీక అని, ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో ఉత్తమంగా నిలిచిన వినాయక మంటపాల నిరాహకులకు ప్రజాప్రతినిధులు, అధికారులు జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

## నృసింహుడిని దర్శించుకున్న సినీ నిర్మాత దిల్ రాజు

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు బుధవారం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. దిల్ రాజు తొలుత ప్రదానాలయం శ్రీ యోగనంద లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం అన్ని అనుబంధ ఆలయాలలోని స్వామివారల దర్శనం చేసుకున్నారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు, అర్చకులు దైవ ఆశీస్సులు అందించారు. దేవస్థానం పక్షాన సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాన్ని అందించి దిల్ రాజు ను సన్మానించారు. వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, అర్చకులు నంబి నరసింహమూర్తి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎస్.దినేష్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.